తనను గురించిన నిజం

"ప్లాట్‌ఫారమ్ కూడా అందంగానే ఉంటుంది" అనుకున్నాడు చక్రధరరావు.

ఏర్‌కండిషన్డ్ హోటల్లో భోజనంచేసి, కిళ్లీ బిగించి సిగరెట్ కాలుస్తూ, ట్యూబ్‌లైట్ల వెలుగులో దేదీప్యమానంగా వెలిగిపోతున్న ప్లాట్‌ఫారాన్ని, రైళ్లకోసం వచ్చిన జనంలోని ఆడపిల్లల్నీ చూసి ఆ నిర్ణయానికి వచ్చాడు. ఇన్ని వందలమంది, లేక వేలమంది రోజూ గమ్యాలు చేరటానికి ఉపయోగపడే రైలుమీద అతనికి ప్రేమ కలిగింది. ఐతే ఇందర్లో హాయిగా, సుఖంగా ఉంటున్న వారెందరు? మూడో తరగతి టిక్కెట్టు తీసుకుని ఆ రద్దీలో, తోపులాటలో నరకాన్ని చవిచూస్తూ ప్రయాణంచేసే అభాగ్యులు తలంపు రాగానే అతనికి జాలి కలిగింది. సెకండ్‌క్లాసులో ప్రయాణం చెయ్యటానికే తనకు తలప్రాణం తోక్కొచ్చినంత పనౌతోంది. ఆదరా బాదరా ప్రయాణం కావటం చేతగాని, లేకపోతే హాయిగా ఫస్ట్‌క్లాస్‌లోనే వచ్చి ఉండేవాడు.



ఏమైనా తన ప్రయాణం విఫలం కాలేదనుకున్నాడు. చక్రధరరావు. నాన్న బలవంతం లేకపోతే మరో రెండు రోజులు ఈ వూళ్లోనే గడపాలని కూడా ఉంది. ఆ హోటల్లో మాత్రం కాదు. అనుకున్నాడు తను, కసిగా నవ్వుకుంటూ.

స్టేషన్‌నించి ఫర్లాంగు దూరంలో ఉన్నదా హోటలు. చక్రధరరావుకు, ఆ హోటల్‌కి వెళ్ల వలసిన అవసరం జ్ఞాపకం రాగానే మిత్రుడు సత్యంమీద వళ్లు మండిపోయింది. రైలు దిగంగానే భుజం మీదెక్కించుకుని ఇంటికి తీసుకుపోతానని ఉత్తరం రాసిన సత్యం రైలు దరిదాపులకైనా రాలేదు. పావుగంట ప్లాట్‌ఫారంమీద వేచి చూసి, ఆ తర్వాత స్టేషన్ బైటికి వచ్చాడు. సత్యం రాడేమో అసలు అన్న అనుమానం తనకి తగల్లేదు. ఎలా రాకుండా ఉంటాడు? ఆలస్యం ఐవుండవచ్చు. అందులో వాడి తప్పేమీ ఉండదు. నూటయాభై రూపాయల ఉద్యోగంకోసం వాల్తేరు నించి విజయవాడ వచ్చే అవసరం కలిగించిన ఆర్థిక స్థితి అతనిది. ఉద్యోగంలో చేరిన రాత్రే పెళ్ళి చెయ్యాలన్నది, పుస్తకాల్లోనూ, తాళపత్ర గ్రంథాల్లోనూ రాయకపోయినా, అదమలులో ఉన్న సాంఘిక నియమం గనక వాడికి పెళ్ళి కూడా ఐంది పెళ్ళి ఐంది అనే మాట పూర్తి కావటానికీ, పిల్లలు కలగటానికీ మధ్య కాలం సింహేంద్ర మధ్యమ నడుం అంత సన్నటిది. పసిపిల్లాడితో సంసారం అంటే తనకి వూహించటాని క్కూడా భయమే. అలాంటి సత్యం వేళకి రాకపోవటంలో ఆశ్చర్యమేమీలేదు. కాని, చివరికి సత్యం అసలే రాలేదు. ఆ సంగతి నిర్ధారణ చేసుకునేసరికి స్టేషన్ దాపులో ఒక్కటంటే ఒక్క రిక్షా మిగిలింది.

రిక్షా సంగతి గుర్తుకు రాగానే చక్రధరరావుకు ఒక చిత్రమైన సన్నివేశం గుర్తు కొచ్చింది. ఏలూరు స్టేషన్లో ఎవరో ఒక యువకుడు ఉరుకులూ పరుగుల్లోవచ్చి రైలెక్కేశాడు. అతని వాలకం చూడంగానే ఎవరో మూడో తగరతి టిక్కెట్టు కొనుక్కుని సెకెండ్ క్లాసులో ఎక్కిన వాడనిపించింది. నీరు కావి పట్టిపోయిన పైజమా, చొక్కా, గుబురుగా పెరిగిపోయిన గడ్డం, చేతిలో కాన్వాసు సంచి, అది అతని వేషం. కంపార్టుమెంట్‌లోకి రావటమే, ఓ చోట చోటు చూసుకు కూలబడి సంచిలోంచి ఏదో పుస్తకాన్ని తీశాడు. అక్కడ్నించి విజయవాడ వచ్చిందాకా అది చదువుతూనే ఉన్నాడు. విజయవాడ స్టేషన్లో అతను తనకి కనిపించలేదు. తనకు అతన్ని గురించి పట్టించుకునే అవకాశం లేకపోయింది సత్యంకోసం చూడటంలో.

చివరికి తాను స్టేషన్ బైట నుంచుని, మిగిలిన ఒక్క రిక్షాని పిలుద్దామనుకునేటంతలో అతను స్టేషన్ మెట్లు దిగుతూ కనిపించాడు.

మెట్లు దిగుతున్న అతని ముఖం చూడగానే, దంత ధావనాదికాలు స్టేషన్లోనే ముగించుకున్నట్లు అర్థమైంది. అతనికి. అత నెక్కడికి పోతాడో తెలుసుకోవాలన్న కుతూహలం తనకి తెలియకుండా కలిగింది. కాని, అప్పటికే ఆ యువకుడు కేకవేయ్యటమూ, రిక్షావాడు అతని దగ్గరకు పోవడమూ జరగడమేకాక, "ఎక్కడికి పోవాలి బాబూ?" అని అడిగాడు రిక్షావాడు.

"శ్మశానానికి" అన్నా డతను.

ఆ మాట వినిపించగానే తన ఒళ్లు జల్లుమన్నది. చాలా దారుణమైన దృశ్యం చూసినట్లు, ఎవరిదో ఆర్తనాదం విన్నట్లు అనిపించింది. ఆ షాక్‌నుంచి తాను కోలుకునే సరికే అతను రిక్షావాడితో బేరం ఫైసలు చేసుకోవటం, అతన్నెక్కించుకుని రిక్షా వెళ్ళిపోవటం జరిగిపోయింది.

కూతవేటు దూరంలో ఎక్కడా వాహనం ఏదీ లేదనే స్పృహ పరిగేసరికి తనకు పూర్తిగా నిస్పృత్తవ అవరించినట్లైంది. చేసేదిలేదు గనక సూట్‌కేసు మోసుకుంటూ నటరాజా సర్వీస్ కానిచ్చాడు. ఫర్లాంగు దూరం నడిచేసరికి 'ఏదో విలాస్' కాఫీ భోజన విశ్రాంతి భవనం అని బోర్డు కనిపించింది. దాని రూపు రేఖావిలాసాలు బైటికి భయంకరంగా కనిపించినా, నెత్తిన మాడుస్తున్న ఎండ తొందర కలిగించటంతో అందులోకి పోయాడు. ఆ హోటల్ని పదిహేడో శతాబ్దంలోనో, పదహారో శతాబ్దంలోనో కట్టించి ఉండాలి. అందులోనే ఒక గుహ కిరాయికి తీసుకుని ముళ్ల మీదున్నట్టుగా అవశేషాలు తీర్చుకున్నాడు. హోటల్నించి బైటపడి డైరీలో రాసుకున్న ఎడ్రస్ సహాయంతో సత్యం ఇంటికి చేరుకున్నాడు రిక్షామీద.

ఇంటి దగ్గర తన కెదురైన సత్యాన్ని చూసేసరికి ఒళ్లు మండిపోయింది తనకి. పక పక నవ్వుతూ, "ఇంత లేటైందా రైలు? సామానేదీ?" అన్నాడు. నాలుగూ దులిపేద్దామనుపించింది. చివరికి సత్యమే క్షమార్పణ చెప్పుకున్నాడు. "అర్జంటుగా రమ్మని మా మేనేజర్‌గారు కబురు చేశాడు భాయీ! పోక తప్పిందికాదు." అని.

తనెంత అవస్థ పడిందీ చెప్పి, "ఇలా నే నొస్తున్నానని చెప్పి వచ్చెయ్యలేక పోయావా?" అన్నాడు తను.

"నేనూ నీలాగే లక్ష్మీపుత్రుడైనైతే మేనేజర్ మాట ధిక్కరించి ఉందును. నాకు ఆయనగారి గుడ్‌బుక్స్‌లో ఉండటం అవసరం."

"కాకా కూడా నేర్చుకున్నావన్న మాట?"

"నువ్వేమైనా అనుకో. నా అనుభవంలో కాకా పట్టని వాడంటూ కనిపించలేదు. తేర తమ భేదాలుంటే ఉండొచ్చు......అది పోనీగాని నువ్వు నిజంగా ఉద్యోగం కోసమే వొచ్చావా?"

తనకి నవ్వొచ్చింది. "నేను తగనంటావా?" అన్నాడు.

"అది కాదు. అంత దూరంనించి ఇంత దూరం ప్రైవేటు కంపెనీలో ఉద్యోగానికి రావాల్సిన గతేమిటా నీకని?—"

ఆ గతిలోని పన్నాగం, సత్యానికి వివరించేందుకు పది నిముషాలు పట్టింది తనకి. తాను ఉద్యోగంకోసం వచ్చిన యూనివర్సల్ ప్లాస్టిక్స్ కంపెనీ మార్కెట్లో మంచి పేరున్నది. తొందర్లోనే ఎగుమతులు కూడా సాగించబోతుంది. ఆ కంపెనీకి, తమకి లావాదేవీలున్నా, అవి చాలా కొద్ది పాటివి. వాటిని దృఢతరం చేసుకునేందుకు సాధనంగా ఈ ఉద్యోగం తన కవసరం. తమ దగ్గర ముడి సరుకు కొనవల్సింది వాళ్లు. స్థానబలిమిలో నమ్మకం జాస్తి తన తండ్రికి.

"మొత్తానికి మీ నాన్నగారు చాణుక్యుడు" అన్నాడు సత్యం చివరికి.

"ఎంత చాణక్యతనం లేకపోతే వ్యాపారం గడుస్తోందంటావ్?.......సరేగాని ఇంటర్వ్యూలు ఎన్నింటికి?"

"దాని సంగతి చెప్పటానికే మేనేజర్‌గారు రమ్మన్నాడు. మొత్తం పన్నెండుమందిని ఇంటర్వ్యూకి పిలిచారట. అందులో మొదటి ఆరుగుర్ని పదకొండునించి పన్నెండు లోపు పిలుస్తారట. మిగతా ఆరుగుర్ని రెండింటినించి పిలుస్తారట."

"నేను మొదటి లిస్టులో ఉన్నట్టా, రెండో లిస్టులో ఉన్నట్టా?"

"మొదటి లిస్టులో, మొదటి పేరు నీదే"

ఆ మాట వినంగానే తనకి రాజారావుగారు గుర్తు కొచ్చాడు. మొత్తంమీద ఆయన కొంత గ్రంథం నడిపి ఉండాలి. ఈ ఉంటర్వ్యూ ఐపోంగానే ఆయనింటికిపోయి చూడాలి.

"ఐనా నీకు ఇంటర్వ్యూ ఏవిటిలే? మూల విరాట్టే నీ వాడి మనిషి" అన్నాడు.

"ఏడిశావులే. టైమవుతోంది లే."

యూనివర్సల్ ప్లాస్టిక్స్ ఆఫీసు దగ్గర కొచ్చేసరికి సరిగ్గా పదైంది. ఆ గంటసేపూ తనతో బాటు ఇంటర్వ్యూ కొచ్చిన వారితో బాతాఖానీ వేయటంతో సరిపోయింది. అందర్లోనూ ఉద్యోగం కోసం ఆత్రం పడటం కనిపించింది. మీ కెవ్వరికీ రాదు. నాకు రిజర్వైంది. అని చెబుదామా అనిపించింది కూడా తనకి. తన తండ్రి ఏమైనా అంటాడేమో లేకపోతే ఇంటర్వ్యూ మానుకునే వాడే తను. అందులో అందరూ ఉద్యోగం తాలూకు అవసర తీవ్రత కలిగిన వారే. తనకేం?

పదకొండు దాటాకగాని ఆఫీసరు రాలేదు. అంతదాకా గోళ్లు గిల్లుకుంటూ కూచోవటం తనకు చిరాకే కలిగించింది. ఉద్యోగాలకోసం ఈ కంపెనీల వాళ్ళు జరిపే తంతు మీద ఏవగింపు కలిగింది కూడా. ఇదీ ఒక రకమైన చెలగాటం అనిపించింది. 'దొర'గారు రూమ్‌లోకి పోయి కూచున్నాక పావుగంటకి ఇంటర్వ్యూ ప్రారంభమైంది సత్యం చెప్పిన సంగతి నిజమే. మొదటగా తననే పిలిచారు. తను గదిలో అడుగు పెట్టగానే "కూంచోడి" అన్నాడు దొర! మరొకాయన కూడా అక్కడ కూచుని ఉన్నాడు. ఆయ నెవరో, అక్కడికెలా వచ్చాడో అర్థం కాలేదు తనకి. తర్వాత సత్యం చెప్పాడు. తను సిగరెట్ కాల్చుకోవటానికి రోడ్ మీదికి వెళ్ళినప్పుడు ఆయన వచ్చాడట.

తన వూరు, పేరు అడిగాక "మీకు రాజారావు గారు బంధువులా?" అనడిగా డాయన.

"కాదండీ. మా నాన్నగారి స్నేహితులు."

"అలాగా?" అని తన మార్కుల లిస్టు చూసి, "మీకు బుక్‌కీపింగ్ అంటే పడదు కాబోలేం?" అన్నా డాయన.

నిజం చెప్పాలంటే ఆయనా మాట అనంగానే తనకి సిగ్గేసింది. ఎకనామిక్సూ, బుక్‌కీపింగూ తనకి బద్ధ శత్రువులు. అదీగాక, అవి స్పెషల్ సబ్జెక్ట్సు కాకపోవడంతో తనకి శ్రద్ధ కూడా లేకపోయింది. తలవంచుకుని ఏదో నసిగాడు చివరికి.

"ఎడ్వాన్స్‌డ్ ఎకౌంట్స్ బాగానే చేశారు..... ఆల్‌రైట్! రిజల్ట్సు తర్వాత తెలియచేస్తాం" అన్నా డాయన నవ్వుతూ.

తను లేచి బైటి కొచ్చేసరికి మిగతా వారంతా తన చుట్టూ మూగారు. తననేం ప్రశ్నలు వేశారో వాళ్లకి కావాలి. తనకి నవ్వొచ్చింది. తోచింది భోంకి ఇవతల పడ్డాడు. సత్యం తనతోబాటు రోడ్ మీదికి వచ్చి, "ఏమైంది?" అన్నాడు నవ్వుతూ.

జరిగింది చెప్పాడు తను.

"చెప్పలా? .... కాని, నీ కదంతా చాలా క్రూరంగా కనిపించటం లేదూ?"

"ఏం చేస్తాం?"

"నిజమే......సరే! భోంచేసి రూమ్‌లో ఉంటావా? సాయంత్రం హాజరవుతాను."

"పొద్దున్న వచ్చావుగా?.......రాజారావుగారితో కొంచెం పనుంది. అది చూసుకుని రూమ్‌కి పోతాను"

"అచ్ఛా! ఏవిటో ఆయన్తో పని? పెళ్ళి సంబంధమా?"

"కాదులే. ఆ ప్రమాదం ఇంతలో లేదు"

సత్యం నవ్వుతూ వెళ్ళిపోయాడు లోపలికి. తాను రిక్షా ఎక్కి రాజారావు గారింటికి చేరేసరికి ఆ ఇంటిముందు కాంపౌండులో వనకన్యలా తిరుగుతూన్న అమ్మాయి మొదట కనిపించింది. ఆ అమ్మాయిని అంతకుముందెన్నడూ చూసి ఉండకపోయినా, ఎవరో గుర్తించటానికి ఆలస్యం కాలేదు. సత్యంతో తాసు లేదని చెప్పిన ప్రమాదం కలగటానికి ఆస్కారం కనిపించింది. అన్నయ్య ఆమెను గురించి అన్నదాంట్లో అతిశయోక్తి లేదు. నాన్న అభిప్రాయంలో అసహజమూలేదు. సరళ అందంగానే కాదు—ఆకర్షణీయంగా కూడా ఉంది.

తను లోపలికి పోయి కూచున్న పది నిముషాలకి ప్రేవుమని తేన్చుకుంటూ బైటికి వచ్చాడు రాజారావుగారు. తన కెప్పుడూ ఆయనంటే ఒక రకమైన అనుమానమే. ఆ మనిషిలో చదువుంది. తెలివి తేటలున్నాయి. ఎడా పెడా ఆర్జిస్తున్నాడు. కాని, ఈయనకి హోదా నిలుపు కోవటమూ, సంస్కారయుతంగా ప్రవర్తించటమూ తెలుసునా? అని. కుశల ప్రశ్నాదికాలు ఐనాక "పెళ్ళి చేసుకోవుటోయ్?" అన్నా డాయన.

"ఎందుకులెండి అప్పుడే?"

"అదేం మాట? నువ్వింకా బుల్లి పాపాయి ననుకుంటున్నావా? నీ వయసులో నాకు రెండేళ్ళ కొడుకు. తెలుసా?"

"ఆ రోజులు వేరు లెండి"

"అవున్లే!......ఎన్ని వేలు కావాలో కట్నం" అన్నా డాయన నవ్వుతూ.

ఆయన అభిప్రాయం తెలియటానికి ఎంతో సేపు పట్టలేదు. కట్నం కానుకల విషయంలో తనకు నిర్ణీతమైన అభిప్రాయమంటూ లేదని ఒప్పుకుంటాడు. కావలిసినంత ఆస్తి ఉండి, ఆడంబరంగా పెళ్ళి చెయ్యగల స్తోమతు ఉన్నవాడు

47 వ పేజీ చూడండి

ది తానిదివరకు జాగ్రత్తగానే దించాడు. అందులో బ్రహ్మం రాసిన ఉత్తరం పెట్టాడు. జిగురుతో అంటించి వెనకాల ఎడ్రెస్ తన పేరు ముందు కేరాఫ్ అని రాసి పైన తమ్ముడి పేరు రాశాడు.

బ్రహ్మం—"అద్భుతంరా నీ బుర్ర" అంటూ భుజం తట్టాడు.

'చంద్రయ్యా! తమ్ముడు తోటలో ఉంటాడు. బహుశా, నువ్వీ ఉత్తరం పట్టుకెళ్లి ఈ ఉత్తరం వచ్చి చాలా రోజులయిందనీ—అప్పటికింకా వాడు రాకపోవడంవల్ల అన్నగారు పెట్లో దాచి పెట్టారనీ చెప్పి—అయ్యగారి కిప్పుడు గుర్తు కొచ్చింది. అర్జంటుత్తరమేమో ననిపంపించారని చెప్పు. అర్థమైందా!"

"అర్థమైంది బాబూ!" చంద్రయ్య ఆ లెటర్ తీసుకుని వెళ్లిపోయాడు.

"ఒక ముఖ్య విషయం చెప్పకుండా దాచినందుకు నన్ను క్షమించండ్రా" అన్నాడు బ్రహ్మం

మిత్రులంతా ఆశ్చర్యంగా బ్రహ్మం వంక చూశారు.

స్టంటు సినిమాకథ

"నేను సినిమా తీయ దల్చుకున్న మాట నిజమే. అయితే స్టంటు తీయాలనే ఉద్దేశ్యం మాత్రం కాదు. అనుకోకుండా నా కాస్త కలిసిన మాట నిజమే. అయితే లాటరీలో మాత్రం కాదు. చిన్నప్పు డనేవాణ్ణిగా. నా దగ్గరే కనక డబ్బుంటే మిమ్మలందర్నీ పెట్టుకుని సినిమా తీస్తానని. ఆ ఐడియా తట్టే సినిమా తీద్దామనుకున్నాను. ఈ విషయమే మీ అందరికీ చెప్పి మిమ్మల్ని ఆశ్చర్య సాగరంలో ముంచాలని వచ్చాను. వచ్చేసరికి ముందే తెలిసిన వాళ్లలా మీరు సినిమా తీయడం సంగ తెత్తారు. అందుకే స్టన్నయ్యాను."

శంకర్రావు నవ్వి—"అయితే, నిజంగా సినిమా తీస్తున్నా నన్నమాట!" అన్నాడు. "ఆ! మిమ్మ ల్నేదో సర్‌ప్రైజ్ చేయాలని ఈ ఏప్రిల్ ఫస్టును పెట్టుకున్నాను. పొరబాటున ఈ నేను వస్తున్నట్లు రాజారావుకి చెప్పడంతో నా ప్లానంతా తల్లకిందులై మనమంతా ఏప్రిల్ ఫూల్స్ కావలసి వచ్చింది."

"అదెల్లా? ఏప్రిల్ ఫూల్ రాజారావే అవు తాడు" అన్నాడు సుందరం.

"అవును. మన్ని ఏప్రిల్ ఫూల్ చేయబోయి తనే ఫూలయ్యేడు వాడు" అన్నాడు గోపాలం తమ్ముడి మీద జాలిపడుతూ.

"ఇంకాస్సేపట్లో వాడొస్తాడు. తలుపు తీయండి చెప్తాను" అన్నాడు బ్రహ్మం......

ఓ అరగంట అనంతరం రాజారావు వీరవంగా వచ్చి అన్నయ్య రూం దగ్గరికి వచ్చి తలుపు తట్టాడు తలుపు తీసిన ఇద్దరూ తలుపు పక్కకి తప్పు కున్నారు. రాజారావు కెదురుగా బోర్డు కన్పిం చింది.

"ఏప్రిల్ ఫూల్‌కు స్వాగతము." ★

ఖర్చు పెడితేనేం? మూలుగుతున్న మూటలకి సంచలనం కలుగుతుంది. కూతురికి రాణివాసం కోరుతున్నాడు. అంతటి కోరిక ఎలా తీరుతుంది?

"రామభద్రయ్యగారి సంగతి కనుక్కున్నారా?" అన్నాడు చివరికి తను.

"లేదోయ్! నిన్నా మొన్నా పనులతో తీరికలేక పోలేక పోయాను. ఇవాళ కారేమో గుంటూరు పంపించాను. శ్రమ అనుకోకపోతే నువ్వు పోయిరా."

"ఎవరి పని వాళ్ళు చేసుకోవటం శ్రమేవుంది లెండి."

తాడేపల్లి ఎలా వెళ్లాలో తెలుసుకుని తిన్నగా భోజన హోటల్‌కి వచ్చాడు తను. ఉన్నంతలో కాస్త పరిశుభ్రంగా కనిపించిందది. టికెట్ కొనుక్కుని లోపలకు పోబోతుండగా తిరిగి ఆగడ్డపతను కనిపించాడు. అతని చేతిలో పుస్తకం అలాగేఉంది. భోజనంచేసి బైటికి వస్తున్నాడు. ఎందుకోగాని అత నక్కడ కనిపించటం తనకి నచ్చలేదు. అతను మాత్రం తనని చూడంగానే చిన్నగా నవ్వినట్టు జ్ఞాపకం.

పైకి డాబుసరేగాని, హోటల్లో భోజనం ఏడిసి నట్టుగా ఉంది. ఒంటి గంటైంది గనక భోజనం అంతకన్నా బావుండటానికి వీల్లేదన్న సిద్ధాంతాన్ని సర్వరూ, మేనేజరూ ఇద్దరూ ప్రతిపాదించారు. ఖర్మ అనుకుంటూ బైట పడ్డాడు. తాడేపల్లిపోయి రామభద్రయ్యగారితో మాట్లాడి తిరి గొచ్చేసరికి సాయంత్రం ఏడు దాటిపోయింది. సత్యం కోసం వెయిట్‌చేసి లాభం ఉండదు గనక అవశేషాలు తీర్చుకుని స్టేషన్ చేరుకున్నాడు.

స్పెన్సర్స్‌లో భోజనం అద్భుతంగా ఉంది......

స్టేషన్‌కి రాకముందు సత్యం ఇంటికి పోయి రావలిసింది అనుకున్నాడు చక్రధరరావు. కనీసం సరళ సంగతన్నా వాడితో చెప్పే అవకాశం కలిగేది. ఇప్పటికైనా మించిపోయిందేమీ లేదు. ఉత్తరం రాయొచ్చును. సరళ సంగతి తలంపుకు రాంగానే అతనికి కించిత్ గర్వం (!) కలిగింది. తన స్నేహితుల్లో ఎవరికీ, తనకు తెలిసినంతవరకూ, అంత అందమైన భార్య లేదు.

తననుగురించిన నిజం

13 వ పేజీ తరువాయి

ఆలోచనల వరుస తెగిపోవటంతో ముందుకు కదిలాడు చక్రధరరావు. అతనికి సరదాగా ఎవరోనన్నా కబుర్లు చెప్పాలనిపించింది. వూరుకాని వూళ్లో ఎవడు కనిపిస్తాడు తెలిసిన వాళ్లు. కనీసం ఆ గడ్డపతనన్నా కనిపిస్తే......

చక్రధరరావు కళ్లకి ఆ మరుక్షణాన కనిపించిందతనే. బుక్‌స్టాల్ దగ్గర ఏదో పుస్తకం కొంటున్నాడతను. అతను తనవేపు చూస్తే తనను పలకరించక మానడు. ఆ తలంపుతో అతని పక్కకు పోయి నుంచుని తానూ కొనేవాడిలాగా పుస్తకాలు చూడసాగాడు. రెండు నిముషాల తర్వాత అతను పుస్తకం తీసుకుని డబ్బు లిచ్చేసి ఇతని వంకైనా చూడకుండా వెళ్ళిపోయాడు.

చక్రధరరావుకు ఒళ్లు మండిపోయింది. కాలర్ పట్టుకుని గూబమీద నాలుగు తగిలించాలనిపించింది. ఏమిటతని గర్వం?

చక్రధరరావు స్టాల్ దగ్గర్నుంచి ఇవతలకి వచ్చాడు. ప్లాట్‌ఫారంమీద విపరీతంగా ఉన్నారు జనం. పెట్టెలూ, బెడ్డింగులూ కాక, గిన్నెలూ, కారియర్లతో నిండిపోయి ఉంది అంతాను. అవన్నీ దాటుకుని ముందుకు వచ్చాడు. కాస్తంత దూరంలో హడావిడిగా వెళుతున్న సూట్‌వాలా ఒకడు అతని దృష్టిని ఆకర్షించాడు. అతని ముఖం పూర్తిగా కనిపించక పోయినా, అతనెవరో గుర్తించటానికి ఎంతో సేపు పట్టలేదు. అతను మూర్తి.

మూర్తి తనకి ఇంటర్‌లో క్లాసుమేట్. ఇద్దరిదీ ఒకటే గ్రూపు. తనకు ఒంటబట్టక చివరికి బి. కాం. లో చేర్పించిన మాథమెటిక్సూ, ఫిజిక్సూ, అతనికి మంచినీళ్ళ ప్రాయంగా ఉండేవి. మనిషి స్వతహాగా అందగాడు. ఆపైన లెక్చరర్లచేత 'బ్రిలియంట్' అనిపించుకున్నవాడు. అతనికీ తనకీ మంచి దోస్తీ ఉండేది. అతనికి తండ్రి లేడు. ఆస్తి కూడా లేదు. కాలేజీలో స్కాలర్‌షిప్ రావటానికి, తానూ, తన తండ్రి ద్వారా కొంత సాయం చేశాడు. స్కాలర్‌షిప్‌మీద చదువుకుంటున్నవాడు, అందగాడు, 'బ్రిలియంట్' అంటే పైకనగూడదుగాని కాలేజీ ఆడపిల్లలకి చాలా మధురమైన అభిప్రాయం ఉంటుంది. అందులో కూడని దేదీ లేదు నిజానికి. పెళ్ళికాని ఆడపిల్లకి మరో పెళ్ళికాని అబ్బాయిమీద అలాంటి అభిప్రాయం ఉండదన్న గారంటీ కూడా ఏమీ లేదు. ఆ సంగతి ఒప్పుకోవటానికే చిక్కు. ఒప్పుకుంటే కొంప మునిగిపోతుందేమో? ఇంతకీ అతనంటే ఆడపిల్లల్లో చాలామందికి ఇష్టమన్న సంగతి తనకి తెలుసు. అందుకుతాను అసూయ పడలేదు. అతని పక్కన తానుండటం తనకూ కొంత స్థాయి పెరిగిందని ఒప్పుకోవటానికీ, తన కభ్యంతరం లేదు. అలాంటి మూర్తి ఆ తరువాత ఇంటర్ పాసై, ఇంజనీరింగ్‌లో చేరాడు. ఈ పాటికి ఇంజనీరు ఐవుండాలి. వాడి వర్తమానస్థితి తెలుసుకోవాలనిపిస్తోంది తనకి.

చక్రధరరావు, మూర్తి వెళ్ళిన దిక్కుగా వెళ్ళి నాలుగు వేపులా చూశాడు. అతను కనుచూపు మేరలో ఎక్కడా కనిపించక పోవటంతో అతనికి నిరాశ కలిగింది. మరి కాస్త దూరంపోయి చూద్దాం అనుకుంటుండగానే మైక్‌లోంచి ఎనౌన్సుమెంటు వినిపించింది. వాల్తేరుబండి కదలబోతుందీ అంటూ.

చక్రధరరావు ఆదరా బాదరాగా వచ్చి కంపార్ట్‌మెంట్ ఎక్కాడు. కంపార్ట్‌మెంటులో కూచుని వున్న ఐదారుగురిలోనూ 'అతనూ' కనిపించాడు. పలకరింపుగా అతను చిరునవ్వు నవ్వినా అతన్తో మాట్లాడటానికి మనస్కరించలేదు చక్రధరరావుకు. తన సీట్లోపోయి కూచుని బైటికి చూడసాగాడు.

బండి కూతపెట్టి కదిలింది. నాలు గడుగులు వేసిందో లేదో రొప్పుకుంటూ కంపార్టుమెంట్‌లోకి వచ్చిపడ్డ మనిషిని చూసి, 'హల్లో' అని కేక పెట్టాడు అతను. బైటికి చూస్తూ కూచున్న చక్రధరరావు ఆ కేకకి ఉలిక్కిపడి ఇవతలికి చూశాడు. మూర్తి!

మూర్తి అతని పక్కకిపోయి కూచుని "ఏమిటి

విశేషాలు?" అన్నాడు జేబు రుమాలుతో చెమట తుడుచుకుంటూ.

"ఏమున్నై? మీరే చెప్పాలి" అన్నాడతను.

"మీరు చెప్పేవి లేక పోవటమేం? గడ్డం గడ్డం పెంచారు. ఏదన్నా మొక్కా?"

"అంతకన్నా ఏఉంటుంది?"

"ఏలూరేనా?"

"ఆ! మీరు?"

తననుగురించిన నిజం

"నేను కాకినాడ వెళుతున్నాను......మీ నాన్నగారు కులాసాగా ఉన్నారా?"

"ఆయన పోయారు. మీకు తెలియదా?"

"ఆహా.......ఎప్పుడు? అన్నాడు మూర్తి.

"మూడో నెల గడుస్తోంది. ఆయన అస్తికలు కలపటం ఖాశే చేశాను బెజవాడలో."

"అందుకోసం వచ్చారన్నమాట?......ఇవాళ చాలా దారుణమైన వార్త విన్నానే"

"దారుణమే. నిండా యాభై సంవత్సరాలు కూడా లేవు."

"మీ అన్నయ్యేం చేస్తున్నారు?"

"రైల్వేలో పని చేస్తున్నాడు. వాడి దయ వల్లే పాస్ సంపాయించుకుని వచ్చాను."

మూర్తి ఆ తర్వాత ఏమీ అడగలేదు. అతనూ

TBIY-53 TEL

దాని సువాసన మనోహరమైనది. కుటుంబము వాంఛించే సబ్బు-హమామ్ టాటా ఉత్పత్తి

ఏమీ అనలేదు. చక్రధరరావు మిత్రుడు తన వంక తిగుగుతాడేమో పలకరిద్దామని వూరుకుండి పోయాడు. రెండు నిముషాలు పోయాక 'అతను' లేచి "ఇప్పుడే వస్తాను" అని అవతకి వెళ్లాడు. మూర్తి ఒక్క నిముషం అలాగే కూచుని పక్కకి తిరిగాడు.

"నమస్కారమండి" అన్నాడు చక్రధరరావు నవ్వుతూ.

"హార్నీ! నువ్వా? ఎక్కడ్నించి? ఎందాకా?" అన్నాడు మూర్తి మిత్రుడి దగ్గరికి దూకి.

"ఎన్నాళ్ల కెన్నాళ్ళకి అని అడగాలిముందు." అన్నాడు చక్రధరరావు నవ్వుతూ.

"ఏడిశావులే. ఇందాకా ఇక్కడ ఉండి పలకరించ లేదన్నమాట" అని ఒక్క క్షణం ఆగి, నువ్వు చూడ టానికి చాలా మారిపోయావు సుమా అన్నాడు మూర్తి.

"బాగుపడ్డా నంటావా? చెడిపోయానా?"

"రంగు తేలావు. ఏమిటి విశేషాలు? అంతా కులాసా?"

"కులాసే! నీ సంగతేమిటి? ఏం చేస్తున్నావ్?"

"ప్రస్తుతం ఖాళీగానే ఉంటున్నాను. నాగార్జునసాగర్‌లో ఉద్యోగం వచ్చింది. మరోవారం రోజుల్లో చేరాలి.

"అదృష్టవంతుడివి."

"ఏవదృష్టంలే! విజయపురిని గురించిన జనవాక్యం వింటే గుండెలు జల్లు మంటున్నాయి"

"ఏవో?"

"ఏదీ సరిగ్గా ఉండదుటభాయ్! ధరలు ఆకాశాన ఉంటాయిట. పైగా అడవిలాంటి ప్రదేశం"

"దేశంకోసం బాధ పడాలోయ్"

"నిజమే. కాని ఆమాట అనేవాళ్లకి అర్హత లేకపోతే?"

చక్రధరరావు కంగుతిని "అంటే?" అన్నాడు.

మూర్తి పకపక నవ్వి, "నిన్ను కాదులే......ఈ గొడవకేంగాని పెళ్ళి చేసుకున్నావా?" అన్నాడు. అన్నాడు.

"నువ్వు చేసుకున్నావేం?"

"నీకు తెలీకుండా చేసుకునేటంతటి వాడ్ని కాలేదు"

"ఐతే నేనే అంతటి వాడ్నంటావ్?"

"నీకూ నాకూ పోలిక కేమిటి మిత్రమా?..... ఎందుకు చేసుకోలేదు పెళ్లి?"

"కాలం కలిసి రావద్దూ?......పోనీగాని, నీతో మాట్లాడుతున్న తని పేరేమిటి?"

"ఎవరు?"

"అదేనోయ్! ఆ గడ్డంవతను"

"అతనా?........శాస్త్రి అని. ఏం?"

"నీకెలా పరిచయం?"

"ఏవో కథలూ, అవీ రాస్తుంటాడులే. కాకినాడలో ఎవరో పరిచయం చేశారు."

"అంతేనా?"

"అంతే కాదనుకో! అతన్ని గురించి ఆ తర్వాత చాలా సంగతులు తెలిశాయి. పాపం చాలా జాలి పడవలసిన బతుకతనిది."

"పేదవాడా?"

మూర్తి నవ్వాడు. "పేదరికం ఒక్కటేకాదు జాలిపడతగింది. డబ్బు లేకపోయినా కొంతమంది దర్జాగా బ్రతగ్గలుగుతారు. అంటే అతను అష్ట కష్టాలు పడుతున్నాడని కాదనుకో. కనీసం పైకలా కనిపించే వాడు కాదు. అతని తల్లిమీద ఏవేవో పుకార్లుండేవి. వాటిలో నిజమెంతో తెలీదుగాని అతని తండ్రి వాటిని నమ్మి మనసు పాడు చేసుకుని మంచంగత ప్రాణి ఐనాడు. ఆయన స్థితి బావుండనప్పుడల్లా ఇతనో, ఇతని అన్నగారో తమ దగ్గరికి, వచ్చి తీసుకు పోయి సుశ్రూష చేసేవారు. కాస్త కోలుకోగానే తల్లి రావటం ఆయన్ని తీసుకు పోవటం జరిగేదిట. ఒకసారి ఆమెను చూశాను. మొహాన కానీ, అంత కుంకం బొట్టూ, ముదురురంగు ముతక చీరె, ఆమెను అనుమానించటం తెలివి తక్కువ తనమేమోననిపించింది. ఏమైనా గాథ మాత్రం అది. ఆయన ఆబాధతోనే మూడ్నెల్లక్రితం చనిపోయాడుట. అతను మనసులో చాలా బాధపడేవాడు. పైకి మాత్రం చాలా నవ్వుతూ ఉంటాడు" అన్నాడు.

"మరి అతని చదువు ఎలా సాగిందో?"

"కొన్నింటికి కారణాలు మనకి దొరకవు. అదీ గాక, ఆ అనుమానం నా కెప్పుడూ కలగలేదు. అసలు అంతగాదాకా అతను రానిస్తేగా?"

"గీరగా ఉండేవాడా?"

"చాలా గీరగా ఉండేవాడు. ఎంతో దగ్గిర వాళ్ళేతేప్ప అతని గీరచూసి అసహ్యించుకునే వాళ్లు. ఆ అహంకారం అతను తెచ్చి పెట్టుకున్న

ఒక విదూషకుడు ఒక చమత్కారం చెప్పాడు సభలో.

"అది నాదే" ఒక కుర్రాడి కేక.

"కాని నేను ఒక పోకోడిపొట్లం యిచ్చి దీన్ని సొంతం చేసుకున్నాను" అన్నాడు విదూషకుడు.

గోపాల్ (గూడూరు)

దని అర్థం చేసుకునే వోపిక ఎందరికుంటుంది? అందువల్ల అతనికేకదా నష్టం అంటావు? అంతే కాదు. అది అతని పిరికితనానికి చిహ్నం కూడా. కాని, అతనందుకు బాధ పడలేదు. తన బ్రతుకులోని వెలితిని తనముందే ఎవరూ ఎత్తి చూపించకుండా గర్వాన్ని కవచం చేసుకున్నాడు. చాటుకుండా ఎలానూ అనుకుంటారు. అందువల్ల అతనికి కలిగే ప్రత్యేకమైన బాధ ఏమీ లేదు."

"సమర్థనల కేంలే"

"నిజమే. అందుకే అతన్ని చూసి జాలి పడాలి. అంటున్నాను."

చక్రధరరావు జాలిపడలేక పోయాడు. మూర్తి ఎంత డొంక తిరుగుడుగా చెప్పినా, సత్యం ఒకటే. ఆ శాస్త్రికి చాలా గర్వం. పేదవాడి కోపం పెదవికి చేటు అన్నారు. జాగా ఎరిగి బ్రతికో అని కూడా అన్నారు. గర్వంతో విర్రవీగేవాడి హృదయంలోకి చొరబడ్డాల్సిన అవసరం ఎవరికి? మూర్తిలాంటి వెర్రి వాళ్లకూ, కథలు రాసుకునే పిచ్చివాళ్లకో.

'అతను రాత్రి నాతో పాటే బెజవాడ వచ్చాడులే" అన్నాడు చక్రధరరావు చివరికి.

"అలాగా?.....పరిచయం చేస్తానుండు."

చక్రధరరావు ఎందుకులే అనబోతుండగానే మూర్తి అతన్ని కేకేశాడు. అతను వచ్చి కూచున్నాక ఇద్దరికీ పరిచయం చేసి, "మా వాడు కాస్త ఛిడియస్తుడు లెండి" అన్నాడు మూర్తి.

"పలకరించటానికైనా తీరిక ఉండాలి కదా?" అన్నాడతను నవ్వుతూ.

చిన్నగా నవ్వి వూరుకున్నాను.

మూర్తి, అతను రెండు నిముషాలు గడిచేసరికి ఏవోవే కబుర్లలో పడిపోయారు. చక్రధరరావుకు చిరాకేయసాగింది. అక్కడ్నించి లేచి సిగరెట్ వెలిగించుకుని తలుపు దగ్గర కొచ్చి నిలుచున్నాడు. ఈ శాస్త్రిగాడి కెలాగైనా పరాభవం చెయ్యాలనిపిస్తోంది. తాను మారాడన్నాడుగాని, మూర్తి తానే మారిపోయాడు. తనతో చదువుకుంటున్న రోజుల్లో ఇలా ఉండేవాడుకాదు. అడ్డమైన వాళ్ళనీ వెనకేసు కొచ్చేవాడుకాడు. ఏలూర్లో ఆ సన్నాసి దిగిపోయాక పీడికీ, ఓడోసివ్వాలి. వాళ్లిద్దరూ తన కేమీ అన్యాయం చెయ్యనిమాట నిజమే. కాని, ఇద్దరూ మానర్‌లెస్‌గానే ప్రవర్తిస్తున్నారు. ముఖ్యంగా ఆ శాస్త్రిగాడు.

చక్రధరరావు సిగరెట్ కాల్చటం పూర్తి చేసి, తిరిగి తన సీట్‌లోకి వచ్చి కూర్చున్నాడు. "మీరు రూల్సు బాగా పాటిస్తారే?" అన్నాడు. శాస్త్రి నవ్వుతూ.

"నాలుగక్షర ముక్కలు నేర్చుకున్నాం గదండీ!" అన్నాడు చక్రధరరావు.

"అజ్ఞానం అందరికీ ఉండొద్దూ?" అన్నాడతను.

"జ్ఞానం లేక కాదులెండి. తనంత వాడికింక రూల్సేమిటనే ధీమా ? గర్వం"

"చూశావా? అతనికి జ్ఞానం తెలుసు. నీకు గర్వం తెలుసు" అన్నాడు మూర్తి నవ్వుతూ.

బలవంతాన నవ్వాడు చక్రధరరావు. మూర్తి 'అంతమాట' అనటానికి కారణం ఏమిటో అతనికి అర్థం కాలేదు. మూర్తిలో ఆ లక్షణం కొత్తగా పుట్టిందే. హఠాత్తుగా అతనికి, మూర్తి శాస్త్రిని ఎందుకు సమర్థించాడో అర్థం ఐంది. ఒక స్థాయి నందుకున్నాక, ప్రతివాడూ గతం మర్చిపోతాడేమో! గతం మర్చిపోవటం అంటే వర్తమానంమీద మక్కువ పెరగటం మన్నమాట. అప్పుడు మనుషులు చేసే పనులకీ, ఆడే మాటలకీ ఉండే అర్థం ఒకటే. ఆ అర్థంతో ఉండేవాడు తారస పడితే ఇద్దరూ సన్నిహితు లౌతారు!

"ఇంతకీ మీరు బెజవాడ ఎందుకొచ్చారో చెప్పారు కాదు!" అన్నాడు శాస్త్రి మూర్తితో.

చక్రధరరావుకి వాళ్ల సంభాషణ వినటం ఇష్టం లేక పోయింది. కాని, మరో చోటికిపోయి కూచోవటం అసభ్యంగా ఉంటుంది. మరి చెవులు మూసుకోవటం సాధ్యం కాదుగదా? ఆసక్తి లేనట్టుగా కూచున్నా మాటలు వినపడటం మూళావ ముళ్ల మీద కూచున్నాడనిపించ సాగిందతనికి.

"మీ రెందు కొచ్చారో చెప్పారా?" అన్నాడు శాస్త్రి నవ్వుతూ.

"బావుంది. నే చెబితేగాని చెప్పరా?"

శాస్త్రి నవ్వి "నా స్నేహితు డొకతనుండే వాడు. వ్యాపారాన్ని అసహ్యించుకోవటం గొప్ప కాదనేవాడు." అన్నాడు.

"అదేమిటి? వ్యాపారాన్ని ఎవడసహ్యించుకుంటాడు?" అన్నాడు మూర్తి.

"వ్యాపారాన్ని అసహ్యించుకోవటమంటే అది

కాదు. పూర్తిగా నిజాయితీగా ఉంటే ఏ వ్యాపారమూ నిలవదుగదా! అలాగని మోసం చెయ్యాలని కాక పోవచ్చు. కాని లాభాలు కావాలంటే కొంత దగా చెయ్యక తప్పదు. అంటే ధర హెచ్చు చెప్పటం లాంటివి. రాబడి ఉన్నప్పుడు మడి కట్టుకుంటే చిన్న వ్యాపారాలు నిలవవు. అందుకని ఎవడన్నా

తననుగురించిన నిజం

వ్యాపారం మోసంతో కూడిందంటే వాడు ఒప్పుకునేవాడు కాదు. మన జీవితంలో మనం చేసే ప్రతి పనీ వ్యాపారమేనుట. అన్నం తినటం, బట్టలు కట్టుకోవటం అన్నీ వ్యాపార దృష్టితోనే చేస్తున్నా మంటాడు."

"ఆలోచించాల్సిందే"

"నేను చాలా ఆలోచించి ఆ సిద్ధాంతం నిజమనుకున్నాను. అందుచేత చెప్పేదేమిటంటే మీరెందుకు బెజవాడ వచ్చారో ముందు చెప్పండి."

మూర్తి నవ్వి "చెప్పాల్సిందేమంటారా?"

దేవిక

సౌందర్య రహస్యం...

'లక్సువల్ల నా చర్మ సౌందర్యం అతిమనోహరం'

అనుచున్నది ఈ సుందర తార

దేవిక ఇలా చెప్పుచున్నారు: నా సౌందర్య సంరక్షణ రోజూ లక్సుతో ప్రారంభం, దాని శుద్ధమైన, సౌమ్యమగు, నురగ నాకు ప్రీతి...నా చర్మ సౌందర్యానికి అనువైనది! మరి మీ చర్మ సౌందర్యానికి కూడాను. మీ చర్మ సౌందర్య సంరక్షణ గురించి పరిమళమైన లక్సు శ్రద్ధ వహించుగాక!



లక్సు టాయిలెట్ సబ్బు సినీమా తారలకు సౌందర్యమునిచ్చే శుద్ధమైన, సౌమ్యమగు సబ్బు 4 వానవెల్లి రంగులలోను, తెలుపులోను వున్నది.

హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి

LTS. 146-140 TL

అన్నాడు.

"రహస్యమైతే వద్దులెండి."

"రహస్యం కాదనుకోండి.....సిగ్గేస్తోంది."

శాస్త్రి నవ్వాడు. "సిగ్గంటే జ్ఞాపకం వచ్చింది పొద్దున్నొకాయన ఆడవాళ్లు ఎందుకు సిగ్గుపడతారు అని ప్రశ్న వేశాడు. ఏదో సమాధానం చెప్పాననుకోండి" అన్నాడు.

"ఎవరు బాబూ? అంత గొప్పాయన?"

"కాబోయే యజమాని.....కాని ఏమాట కామాటే చెప్పుకోవాలి మూర్తిగారూ. అంత చదువుకున్నవాడు, హోదాలో ఉన్నవాడూనా? చాలా హాయిగా, స్నేహితుడిలాగా మాట్లాడాడు. అందుకు తగ్గట్టు చాలా స్ట్రిక్టూను. పొగ్పటం అంటూ ఆయన నిఘంటువులో లేదనిపించింది."

మూర్తి పకపక నవ్వి, "బోల్తా పడిపోయారు కూశారా?" అన్నాడు.

అతనూ నవ్వి, "పోన్లెండి. మీ సంగతి చెప్పండి" అన్నాడు.

"ఈ వూళ్లోనే—అంటే బెజవాడలోనే మాకు దూరపు బంధు ఒకాయన ఉన్నాడు. ఆయన కూతుర్ని భార్యగా అంగీకరించటానికి వచ్చాను."

"అదేమిటి?"

"అదంతే. చాలాకాలం క్రితమే అంటే రెండేళ్ల క్రితమే ఈ సంబంధం ఖాయమైంది. కాబోయే అత్తగారు నన్ను చూడాలంటే వచ్చాను."

"మంచి వాళ్లేనా?"

"ఆ. బాగా ఉన్నవాళ్లు కూడాను. నా చదువుకి దానికీ సాయం చేశారు."

"ముందుగానే బుక్ చేసుకున్నారన్నమాట?"

"అంతే. కాని, ఆయన మంచితనాన్ని గౌరవించాలా లేదా?"

"తప్పకుండా మంచితనమేకాదు. ధైర్యం కూడా"

"మరే!......ఇంతకీ మీ ఉద్యోగం సంగతి వెంటనే తెలిసిందా?"

"సాయంత్రానికల్లా చెప్పేశాడు. వచ్చిందిలెండి."

ఏమీ మాట్లాడలేకపోతే బావుండదని "ఎవరి అమ్మాయి మూర్తీ?" అన్నాడు చక్రధరరావు, చిన్నగా నవ్వుతూ.

"రాజారావుగారని— వెంట్రప్రగడవారు గాంధీనగర్‌లో ఉన్నార్లే. వారమ్మాయి సరళ" అని శాస్త్రివేపు తిరిగి, 'మీ ఉద్యోగం ఎక్కడా? ఏదన్నా ప్రైవేటు కంపెనీయా?" అన్నాడు మూర్తి.

చక్రధరరావు దిమ్మరబోయాడు. అతనికి పొద్దున రాజారావుగారు మాట్లాడిన దానికీ, ఇప్పుడు మిత్రుడు చెప్పిన దానికి లంగరంలేదు.

ఆశ్చర్యంలో అతను తన్ను కుంటుండగానే "అవునండీ! యూనివర్సల్ ప్లాస్టిక్స్‌లో" అన్నాడు శాస్త్రి. ★

ఖేరా, ఎల్. కె. ఝా, ఎస్. భూతలింగం, వి. టి. దహేజియా, ఐ. జి. పాటిల్‌లు సభ్యులు. ఈ పథకాల అమలులో గల జాప్యాలను తొలగించి సజావుగా జరిగేట్లు చూడమని రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన సూచనలు, పార్లమెంట్ లోపలా బయటా చెలరేగిన విమర్శన దుమారాలు కారణంగా ఈ సంఘం నియామకం జరిగింది. ఇప్పటి పరిస్థితుల దృష్ట్యా మన ఆర్థికమంత్రి ఈ రెండు పథకాలకు సున్న చుట్టేస్తారనుకుంటే అది అతిశయోక్తి. ఇప్పుడు చెయ్యబోయే పనల్లా ఈ పథకాలకు ప్రజల ఆమోదం పొందేవిధంగా సవరించుకోవటం, నిర్బంధపు పొదుపు విషయంలో ఎలాంటి అవకతవకలు లేకుండా సక్రమంగా ఉండేందుకుగాను, అమలులో గల జాప్యాలను తొలగించటమూ మాత్రమే.

భారతదేశంలోని బ్యాంకులను జాతీయం చేయాలంటూ కాంగ్రెసు సభ్యురాలు శ్రీమతి సుభద్రాజోషీ చేసిన ప్రతిపాదనను (దీన్ని కమ్యూనిస్టులు కూడా బలపరిచారు.) గట్టిగా వ్యతిరేకించటంలో ఆర్థికమంత్రి సఫలులయ్యారు. లోక్‌సభలో ప్రసంగిస్తూ ఆర్థికమంత్రి, అధికార సంపత్తుల కేంద్రీకరణను నిరోధించకపోతే భారతదేశంలో ప్రజాస్వామ్యం మనుగడ కష్టమని అన్నారు.

"అంతేగాదు; వ్యక్తి రంగంలో వున్న అధికారసంపత్తుల కేంద్రీకరణాన్ని అరికట్టేందుకు మనం పరిపాలనాత్మకమైన, శాసనాత్మకమైన పద్ధతులమీదే ఆధారపడాల్సి వుంటుంది. ప్రభుత్వరంగం విస్తృతి గాని, సమాజంలోని తక్కువ అవకాశవర్గాల అభివృద్ధికిగానీ మనం ఈ తత్వాన్ని మనస్సులో వుంచుకునే పథకాలు వేస్తున్నాం" అని కూడా అన్నారు.

భారతదేశంలో నూనె గొట్టాలను ఏర్పరచి

న్యూఢిల్లీ లేఖ

7 వ పేజీ తరువాయి

నిర్వహించేందుకు పరిమిత వ్యయం గల సంస్థ నొకదాన్ని నెలకొల్పాలని భారతప్రభుత్వం ఆలోచిస్తున్నది. ఈ సంస్థల్లో వాటాదార్లుగా రైల్వేలు ప్రభుత్వ రంగంలో ఉన్న పరిశుద్ధి కర్మాగారాలకు ప్రభుత్వ యాజమాన్యంలోని భారతీయ నూనె సంస్థ 'ఇండియన్ ఆయిల్ కంపెనీ' లను చేర్చుకోవాలని అనుకోవటం జరిగింది. అయితే ప్రభుత్వం కాస్త ప్రసన్నంగా ఉంది కనుక, వ్యక్తిరంగంలో ఉన్న మూడు నూనె శుద్ధి కర్మాగారాలు వంపిణీ సంస్థలను ఇందులో చెర్చేందుకు ప్రభుత్వాన్ని ప్రోత్సహించవచ్చు.

ఈ నూనె గొట్టాలు వేసే కార్యక్రమం చాలా రోజు క్రిందటే ప్రారంభమైంది. ఇప్పటికే అస్సాం నూనె గనుల నుండి నున్మతి పరిశుద్ధిశాల దాకా 260 మైళ్ళ పొడుగున, బరౌనీ పరిశుద్ధి కర్మాగారందాకా 720 మైళ్ల పొడుగున నూనె గొట్టాలు ఉన్నాయి. హల్దియా, కలకత్తాల నుంచి బరౌనీకి కలుపుతూ ముడి నూనెకు గొట్టాలను వేసేందుకుగాను ఇ. ఎన్. ఐ. అనే ఇటాలియన్ సంస్థతో ఒప్పందాలు జరిగాయి. అంతేగాక బరౌనీ కాన్పూరుల మధ్య గూడా నూనె గొట్టాలు నెలకొల్పే ఒప్పందం ఒకటి పై సంస్థతోనే కుదుర్చుకున్నారు. ఇవిగాక బొంబాయి— పూనా, కొయాలీ, అహమ్మదాబాద్ ఇంకా గుజరాత్‌లోని కొన్ని ప్రదేశాల్లోను ముడి నూనెకు గొట్టాలను వేయాలనేది ఇంకా ఆలోచనలో ఉన్న కొన్ని ప్రతిపాదనలు. కొచ్చిన్‌లోని నూనెశుద్ధి కర్మాగారం పని ప్రారంభమైంతర్వాత, కేరళలో గూడా ఇలాగే నూనె గొట్టాలను ఏర్పాటు చేస్తారట. రూర్కేలాలోని ఉక్కు కర్మాగారంలో మనమే గొట్టాలు తయారుచేసుకుంటున్నందువల్ల ఇప్పుడున్న ఇబ్బందల్లా ఒకటే, పథకాలు సిద్ధపరచి గొట్టాలు వేయటం. ఈ దృష్ట్యా, ఇప్పుడు కొత్తగా వచ్చే సంస్థ భారత ఆర్థిక విషయంలో చాలా ప్రముఖమైన స్థానం ఆక్రమిస్తుందన్నమాట.

* * *

ప్రభుత్వం, ఇంకా కొందరి సహకారంతో ఫిలిప్స్ పెట్రోలియం సంస్థ 2 మిలియన్ల ఖర్చుతో కొచ్చిన్‌లో నూనెశుద్ధి కర్మాగారాన్ని నెలకొల్పుతూ ఒక టాంకర్ కంపెనీ నెలకొల్పేందుకు కూడా అనుమతించవలసిందని భారత ప్రభుత్వాన్ని అర్థించింది.

నౌకాసంస్థలలో విదేశీ పెట్టుబడులను ఈక్విటీ పెట్టుబడులలో 25% నుంచి 40% పెంచేందుకు ఒప్పుకొంది. అయితే నిర్వహణశాఖ ఉద్యోగుల నియామకం విషయంలో మాత్రం 'షిప్పింగ్ ఆక్ట్' కు సూత్రాలను యథాతథంగా ఉంచింది. అందులో ముఖ్యమైనవి :

(1) కంపెనీ డైరెక్టర్ల సంఖ్యలో 3 వంతులు భారతపౌరులై ఉండాలి.

(2) సంస్థ డైరెక్టర్ల బోర్డు చైర్మన్‌గానీ, మేనేజింగ్ డైరెక్టరుగాని (ఒకవేళ ఉంటే) కూడా భారతపౌరులై ఉండాలి.

(3) మానేజింగ్ ఏజెంట్లు అంటూ ఉంటే వాళ్లు కూడా భారతపౌరులై ఉండాలి. ఒకవేళ అలాంటి ఏజంటుగా ఏదైన సంస్థ ఉండటం జరిగితే అలాంటి సంస్థ కూడా నిర్ణీతమైన అర్హతలను కలిగిఉన్నట్లు దాఖలా చూపాలి.

వీటిల్లో చర్చ అంటూ వస్తే అది ముఖ్యంగా సరుకుల విషయంలో మాత్రమే భారత ప్రభుత్వానికి సంబంధించిన ముడి ఎగుమతులన్నీ కొత్త సంస్థకే ఇస్తాననే హామీ భారత ప్రభుత్వం ఇవ్వాలని ఫిలిప్స్ పెట్రోలియం సంస్థ అభిప్రాయపడుతున్నట్లు తెలుస్తున్నది. అలా కోంటం కూడా సహజమే. ప్రభుత్వం తన ముడి సరుకును భారత పథకం క్రింద నడిచే సంస్థల పడవలకే ఇవ్వాలని అనుకోవచ్చు. అయితే ప్రభుత్వం సిద్ధాంతరీత్యా అలాంటి హామీ ఇచ్చేందుకు వ్యతిరేకతను చూపిస్తున్నది. ఎందుకంటే ప్రభుత్వ యాజమాన్యంలో ఉన్న సంస్థలే టాంకర్లు సంపాదించుకోవచ్చు. ప్రభుత్వం చేసే ముడి సరుకుల ఎగుమతుల విషయంలో వీటికి ప్రాధాన్యం ఎప్పుడూ ఉండనే ఉంటుంది. ★